



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

సోమవారం 25 ఆగస్టు 2025 పేజీలు 8


## లెగసీ వేస్ట్‌ను అక్టోబర్ 2 నాటికి

# పూర్తిగా తొలగిస్తాం

**మచిలీపట్నంలో లెగసీ వేస్ట్ డంపింగ్ యార్డును పరిశీలించిన మంత్రి నారాయణ**

**చెత్తను బయో మైనింగ్ చేస్తున్న విధానాన్ని మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మున్సిపల్ శాఖ మంత్రి పీ.నారాయణ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆదేశాలు ప్రకారం అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో లెగసీ వేస్ట్‌ను పూర్తిగా తొలగిస్తాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 85 లక్షల లెగసీ వేస్ట్ ఉంది.ఇప్పటివరకూ 72 లక్షల టన్నుల చెత్తను తొలగించగా మరో 13 లక్షల టన్నుల చెత్త మిగిలి ఉంది మచిలీపట్నంలో మొత్తం 42 వేల టన్నుల చెత్తకు గాను 19 వేల టన్నులు పూర్తిగా తొలగించాము.ఇక్కడ అదనంగా మెషీన్లు ఏర్పాటు చేసి త్వరితగతిన చెత్త తొలగించేలా ఏర్పాట్లు చేస్తున్నాం.గత ప్రభుత్వం అప్పులతో పాటు 85 లక్షల టన్నుల చెత్త కూడా వదిలి వెళ్ళిపోయింది. చెత్త పన్ను వేసినా చెత్తను తొలగించని చెత్త ప్రభుత్వం వైసీపీది,ప్రజలకు రోగాలకు కారణమయ్యే ఘన, ద్రవ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా ప్లాంట్ లు ఏర్పాటు చేస్తున్నాం. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా సీఎం చంద్రబాబు చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.రాష్ట్రంలో ప్రతి రోజూ వచ్చే 7500 టన్నుల సాలిడ్ వేస్ట్ కోసం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటు చేస్తున్నాం ద్రవ వ్యర్థాల నిర్వహణ కోసం రాబోయే రెండేళ్లలో వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ గొర్రి పాటి గోపీచంద్, నగర అధ్యక్షులు లోగిశెట్టి స్వామి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## నగరంలో త్రిబాణదారి బార్బరిక్ చిత్ర యూనిట్ సందడి




వివరాలు 8లో...




# సండేస్ ఆన్ సైకిల్


వివరాలు 2లో


- సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన డి.సి.పి. ఎస్.వి.డి.ప్రసాద్
- మనసు ప్రశాంతంగా ఉండాలంటే ధ్యానం చేయండి, శరీరం బలంగా ఉండాలంటే వ్యాయామం చేయండి."
- సైకిల్ పై గడిపే అరగంట సమయం, మన జీవితానికి అదనంగా సంవత్సరాలను జోడిస్తుంది."
- "వ్యాయామం అనేది మందు కాదు, కానీ దానిని ప్రతిరోజూ చేస్తే మందులు అవసరం ఉండదు."

## ఆధ్యాత్మిక వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోండి


4

# సండేస్ ఆన్ సైకిల్








**సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన డి.సి.పి. ఎస్.వి.డి.ప్రసాద్**

**మనసు ప్రశాంతంగా ఉండాలంటే ధ్యానం చేయండి, శరీరం బలంగా ఉండాలంటే వ్యాయామం చేయండి."**

**సైకిల్ పై గడిపే అరగంట సమయం, మన జీవితానికి అదనంగా సంవత్సరాలను జోడిస్తుంది."**

**"వ్యాయామం అనేది మందు కాదు, కానీ దానిని ప్రతిరోజూ చేస్తే మందులు అవసరం ఉండదు."**

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఫిట్ ఇండియా కార్యక్రమంలో బాగంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వుల నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ఈరోజు ఎన్.టి. ఆర్.పోలీస్ కమిషనరరేట్ బందర్ రోడ్డు లోని వ్యాస్ కాంప్లెక్స్ వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది, పిల్లలతోటి సండేస్ ఆన్ సైకల్ విత్ స్టేట్ పోలీస్ ఫోర్స్ కార్యక్రమాన్ని ప్రారంభించి వ్యాస్ కాంప్లెక్స్ నుండి పాత పి.సి.ఆర్.జంక్షన్ – బెంజ్ సర్కిల్ – వ్యాస్ కాంప్లెక్స్ వరకు బందర్ రోడ్డు మీదుగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగా డి.సి.పి. మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవన శైలిలో ప్రతిరోజూ మనం ఎక్కువగా ద్విచక్ర వాహనాలు, కార్లలో ప్రయాణించడం ఒక అలవాటుగా మారింది. ఆధునిక సౌకర్యాలతో జీవనం సాగిస్తున్నప్పటికీ, శారీరక చురుకుదనం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ప్రస్తుత కాలంలో అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు సైకిల్ తొక్కడం ద్వారా శరీరానికి అవసరమైన వ్యాయామం లభిస్తుందని, ఇది గుండె సంబంధిత వ్యాధులు, ఊబకాయం, మధుమేహం వంటి అనేక రకాల సమస్యలను నివారించగలదని చెప్పారు. జిమ్ కి వెళ్లడం కంటే సైక్లింగ్ మరింత సహజ సిద్ధమైన వ్యాయామం. సైక్లింగ్ ద్వారా పర్యావరణానికి హాని కలగదు మాత్రమే కాకుండా, శరీరం చురుకుగా మారి మనసు సైతం ప్రశాంతంగా ఉంటుంది. అలాగే ప్రతిరోజూ కనీసం ఒక గంట సమయం ప్రత్యేకంగా కేటా యించి నడక, యోగా, లేదా ఇతర వ్యాయామాలు చేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, శరీరానికి ఉత్సాహం కలుగుతుందని ఎస్పీ వివరించారు. క్రమం తప్పకుండా సైక్లింగ్ చేయడం, వ్యాయామం అలవర్చు కోవడం ద్వారా ఆరోగ్యకరమైన శరీరం, సుస్థిరమైన మనసు, సంతోషకరమైన జీవనశైలిని పొందవచ్చన్నారు. అంతేకాకుండా, ప్రతి ఒక్కరూ తమ రోజు వారీ జీవితంలో కనీసం ఒక భాగాన్ని శారీరక వ్యాయామానికి కేటాయించాలని, అది వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబానికి మేలు చేస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.ఏ.డి.సి.పి. కె.కోటేశ్వర రావు, ఏ. సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ.లు, పోలీస్ సిబ్బంది, నలంద స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.






# రైతాంగ అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**సందడి వాతావరణంలో వేల్పూరు సిద్ధాంతం పిఎసిఎస్ కమిటీ ప్రమాణ స్వీకారం**

**నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే రాము**





**గుడివాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లోని రైతాంగ అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ రూరల్ మండలం వేల్పూరు సిద్ధాంతం పిఎసిఎస్ త్రీ మెన్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు పాల్గొన్నారు. ముందుగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. రైతాంగ బలోపేతానికి సహకార సంఘాలు చేయూతనివ్వాలని, కూటమి ఆకాంక్షలకు అనుగుణంగా రైతాంగ అభ్యున్నతిలో సహకార సంఘాలు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. అనంతరం కమిటీ చైర్మన్ వీరవరపు యేసు బాబు, డైరెక్టర్లు నాగేశ్వరరావు, పేర్ని వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే వేనిగండ్ల రాము మరియు, కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, జగన్మోహన్రావు, గౌర్రె పత్తి సుబ్బారావు, నిమ్మగడ్డ సత్యసాయి,సీత స్వామి, వీరవరపు వంశీకృష్ణ, బసవయ్య, కుటుంబరావు, సొంటి నాగేశ్వరరావు, చినబాబు, రషీద్ బేక్, అమర్ బాబు, తోకల క్రాంతి,కటారి రాంబాబు, సురగన్ సూరిబాబు, సురేష్, నిరంజన్, మెడం వీర్రాజు, మేడేపల్లి వెంకటేశ్వరరావు, విజయ్, కాశీ, జుట్టుకే సురేష్, మదిలి సుబ్బారావు, కోటిలింగం, కట్టా శ్రీనివాసరావు, చీకటి శేషగిరి, రమణ ప్రసాద్,ఇస్సా శ్రీనివాసులు, తాబేలు రాము, మేడేపల్లి టౌనిక్, కానోల్ల బుజ్జి, నాగరాజు, ముత్యంచేరియ, కంచర్ల రవి, రాఘవేంద్రరావు, చిరంజీవి, పలువురు రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు.







# మూడో రోజు కొనసాగుతున్న నిరసన దీక్ష



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామం కృష్ణానది వరదల కారణంగా కోతకు గురై గృహాలు సైతం నదిలో కొట్టుకుపోతుండడంతో స్పందించని అధికారులు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య ధోరణికి గ్రామస్తులు చేస్తున్న నిరసన దీక్ష 3వ రోజుకి చేరుకుంది. కట్టుకున్న ఇల్లు కూలిపోయి గ్రామం కోతకు గురవుతూ ఊరు కొట్టుకుపోవడానికి సిద్ధంగా ఉంటే తమను ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఆదివారం నిరసన దీక్షలో పాల్గొన్న గ్రామానికి చెందిన కృష్ణాజిల్లా మాలమహానాడు నేత దోవా గోవర్ధన్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు ఎడ్లంక సమస్యను నిర్లక్ష్యం చెయ్యడం తగదని అన్నారు. గ్రామంలో తీవ్ర ఆందోళ నెలకొని ఉందని అక్కడి ప్రజలు సరిగ్గా నిద్రకూడా పోకుండా కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. ఇంత విపత్కర పరిస్థితుల్లో 800 మంది ఉంటే అధికారులకు చీమ కుట్టినట్టు కూడా లేకపోవడం బాధాకరం అన్నారు. ఇకపై తమ నిరసన దీక్ష అవనిగడ్డ లో నిర్వహించడం జరుగుతుందని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని గ్రామ సమస్యలకు పరిష్కారం వచ్చే వరకు తమ పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు మెంబరు వనమాలి విజయ్ బాబు, గ్రామస్తులు పెమ్మాడి నాంచారయ్య, మునిపల్లి లాజరు, బందిల లక్ష్మణ్, కొల్లు గోపాల క్రృష్ణ, పెమ్మాడి నాంచారమ్మ, పెమ్మాడి లక్ష్మి, కర్ర మరియమ్మ పాల్గొన్నారు.

# పాత ఎడ్లంక వాసులకు సంఘీభావం తెలిపిన గౌతమ్




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామస్తులు గత మూడు రోజులు నుండి చేస్తున్న నిరసన దీక్షకు వైసీపీ అభిమాని గౌతమ్ తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఆదివారం ఆయన నిరసన దీక్ష శిబిరానికి చేరుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత ఎడ్లంక గ్రామంలో కోతకు గురై నివాసాలను కోల్పోయిన వారికి వెంటనే న్యాయం జరిగేలా ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. నదికి గ్రామం ఉన్నంతమేరా స్థిరమైన రక్షణ కల్పిస్తూ, గ్రామం కోతకి గురికాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, అధికారులకు గ్రామస్థులు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోకపోవడంతో గత మూడు రోజుల నుండి గ్రామానికి చెందిన కృష్ణాజిల్లా మాల మహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ నేతృత్వంలో నిరసన దీక్ష చేస్తున్నప్పటికీ స్పందించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్తినిధులు స్పందించి గ్రామస్తులకు న్యాయం చేయాలని గౌతం డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ నీటి సంఘ అధ్యక్షులు వర్రే బసవారావు, ఎడ్లంక యువకులు బందెల సాంభయ్య, నలకుర్తి రమేష్, నలకుర్తి దీవెన్ కుమార్, నలకుర్తి కిరణ్, నలకుర్తి బాబీ, కైతేపల్లి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ యూరియా అందించాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలో పంటలు సాగు చేసిన రైతులందరికీ యూరియా అందించాలని వైఎస్ఆర్సిపి నాయకులు తుమ్మూరు వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఆదివారం పోలిశెట్టిపాడు గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క పట్టాదారు పాస్ పుస్తకానికి ఒక యూరియా కట్ట మాత్రమే ఇస్తున్నారని రైతులకు సరిపడా యూరియా కట్టలు పంపిణీ చేయాలన్నారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలు అధికంగా పెరగడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రైతులకు సరిపడా యూరియా కట్టలు అందించారని గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వంలో రైతులకు యూరియా దొరకక అనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట మార్కెట్లో ఒక్కొక్క యూరియా కట్ట 400 నుంచి 500 రూపాయల వరకు అమ్ముతున్నారని వాపోయారు. మంచి ప్రభుత్వం అంటూ రైతులకు యూరియా కూడా సరఫరా చేయలేని దుస్థితి ఏర్పడిందంటే సిగ్గు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు యూరియా అందించడంలో టిడిపి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా పంటలు సాగు చేసిన రైతులందరికీ రైతులకు సరిపడా యూరియా కట్టలు అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు.

# దేవాలయాలలో వరుసగా దొంగతనాలు చేసిన ముద్దాయి అరెస్టు





**పామర్రు మేజర్ న్యూస్ :** కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని మొవ్వమండలం కోసూరు, పెదముత్తేవి గ్రామాలలోని 5 దేవాలయాల్లో జరిగిన దొంగతనాలకు సంబంధించి ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు గుడివాడ డిఎస్పి వి ధీరజ్ వినీల్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఆయన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కోసూరు గ్రామంలోని క్షత్రియ రామాలయం, శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయం, శ్రీ మహాలక్ష్మి సమేత గంగానమ్మ గుడి, వినాయకుని మందిరాల లో ఈనెల 20వ తేదీ రాత్రి తాళాలు పగలగొట్టి చేసిన దొంగను అరెస్ట్ చేసామన్నారు. వీటితో పాటు ఇదే నిందితుడు10 రోజుల క్రితం పెదముత్తేవిలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హుండి పగలగొట్టి నగదు చోరీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈనెల 20వ తేది రాత్రి గ్రామంలోని దేవాలయాల తలుపులు పగలకొట్టి వెండి ఆభరణాలు, బంగారు మంగళసూత్రాలతో పాటు హుండీ డబ్బులు పోయినట్లు గ్రామస్తులు గుర్తించి కూచిపూడి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గుడివాడ డిఎస్పి వి. ధీరజ్ వినీల్ పర్యవేక్షణలో పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. శుభాకర్ కూచిపూడి ఎస్సై కె. నాగ విశ్వనాథ్, సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి అన్ని సాంకేతిక కోణాల్లో దర్యాప్తు చేసి, సీసీ కెమెరా ల ఆధారంగా శనివారం నిడుమోలు సెంటరులో ముద్దాయిని అదుపులోనికి తీసుకొని అతని వద్దనుండి దేవుడి 9వెండి కిరీటాలు, శఠగోపము, 14 బంగారు ఆభరణాలు, 2,868 రూపాయల నగదు, మోటార్ సైకిల్ ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మచిలీపట్నం కు చెందిన పెమ్మడి శ్రీ రాములు (39) దొంగతనం చేయుటకు ఐదు రోజుల ముందు చెరువుల మీద చేపలు పట్టడానికి వచ్చి జన సంచారం లేని దేవాలయాలను ఎంచుకుని రాత్రి సమయంలో వరుసగా దేవాలయాల తాళాలు పగులగొట్టి, దొంగతనం చేసినట్లు, ఇదే విధంగా పది రోజుల క్రితం పెదముత్తేవి లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో హుండి పగలగొట్టి నగదు దొంగలించినట్లు డిఎస్పి ధీరజ్ వినీల్ వెల్లడించారు. అరెస్ట్ చేసిన నిందితుడిని గుడివాడలోని అడిషనల్ ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచినట్లు ఆయన తెలిపారు. కాగా ఈ కేసుని త్వరితగతిన ఛేదించిన పామర్రు సిఐ వి.శుభాకర్, కూచిపూడి ఎస్సై కె.నాగ విశ్వనాథ్, కూచిపూడి స్టేషన్ సిబ్బంది ఎస్.నరసింహారావు, పి.శేషుకుమార్, బి.ప్రమోద్, బి.గోపిరాజు లను అభినందించిన డిఎస్పి వీరికి నగదు రివార్డులను అందించారు.



## దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు

**నాగాయలంక ఆగస్టు 24 మేజర్ న్యూస్ :** తెలుగు జాతి రత్నం స్వర్గీయ మండలి.వెంకట కృష్ణా రావు21వరోజు,శతజయంతివేడుకల్లో భాగంగా కృష్ణారావు విగ్రహానికి నిర్వహణ కమిటీ సభ్యులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. శత జయంతి వేడుకల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో, పెద్ద పాలెం సర్పంచ్ దున్న.రాజేష్, భారతీయ జనతాపార్టీ (బి.జె.పి),నాగాయలంక మండల అధ్యక్షుడు గుడివాక శివాజీ,తెలుగుదేశం పార్టీ నాయకులు, తలశిల.స్వర్ణలత మెండు.లక్ష్మణరావు తలశిల. శివశంకర్ రేమాల.బాబురావు, సబ్బినేని మహేష్, తలశిల రామక్రిష్ణ మార్కెటింగ్ యాడ్ చైర్ పర్సన్స్ తాడేపల్లి.పాపారావు,ఉప్పల.ప్రసాద్ బావ దేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్, జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ సభ్యులు బండ్రెడ్డి. మల్లికార్జున్,ఒక్క పట్ల వారి పాలెం సర్పంచి అంబటి శ్యాం ప్రసాద్, మాదివాడ.అర్జునరావు,గుడివాక.శివరావు,మర్రిపాలెం మాజీ సర్పంచ్ బండ్రెడ్డి బోసు మండలి అభిమానులు కూటమి నాయకులు పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## రౌడీ షీటర్లకు పెదపారుపూడిలో కౌన్సిలింగ్



**పెదపారుపూడి ఆగస్టు 24 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండల పరిధిలోని రౌడీషీటర్లకు ఏఎస్ఐ ప్రకాశరావు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అల్లర్లకు పాల్పడవద్దని వారిని హెచ్చరించారు. సత్ప్రవర్తనతో మెలగడం ద్వారా వారిపై ఉన్న రౌడీ షీట్లను తీసి వేయించుకునేందుకు అవకాశం కల్పించుకోవాలని సూచించారు. గతంలో జరిగిన విషయాలను మననం చేసుకోకుండా రానున్న కాలంలో అందరితో కలిసి ఉండేవిధంగా మసులుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు..

## వినాయకుని పందిళ్ళ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి



**పామర్రు ఆగస్టు 24 మేజర్ న్యూస్:** పామర్రు నియోజకవర్గ పరిధిలో పందిళ్లు వేసి వినాయకుని ఉత్సవాలు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పామర్రు, పమిడిముక్కల సిఐలు వి.శుభాకర్, వై.చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు. పామర్రు సర్కిల్ పరిధిలోని పామర్రు, మొవ్వ, పెదపారుపూడి మండలాల్లోనూ పమిడిముక్కల సర్కిల్ పరిధిలోని పమిడిముక్కల, తోట్లవల్లూరు మండలాల్లో ప్రజలు గణేష్ ఉత్సవాలు జరుపుకునేందుకు ఏర్పాటు చేసిన పందిళ్లలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడ్డుకునేందుకు అవకాశం కలుగుతుందని వారు తెలిపారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ఆర్థికంగా ఎక్కువ ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదని, కాన్ బెర్ కంపెనీకి చెందిన కెమెరాలు తక్కువ రేటుకు 1200 రూపాయల ధరకు లభిస్తున్నాయన్నారు. వీటిని ఏర్పాటు చేసుకోవడం కూడాఎంతో సులభతరమని పేర్కొన్నారు. కావున ఉత్సవాలు చేసే వారందరూ పందిళ్ళలో సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవడం ద్వారా తమకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.



## నంచర్ల తనుశ్రీకి విశ్వబ్రాహ్మణ ప్రతిభా పురస్కార అవార్డు అందజేత

**పెనుగంచిప్రోలు, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన నంచర్ల తనుశ్రీకి ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాన్ని అందజేసింది. 2024-2025 సంవత్సర 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా శాఖ ప్రతిభా పురస్కారాలు అందజేసింది. మచిలీపట్నంలోని శ్రీ విరాట్ విశ్వకర్మ భవన్లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బ్రహ్మశ్రీ చింతలూరు సత్యన్నారాయణ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందుకుంది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి పి విజిరామారావు తదితర సంఘ పెద్దలు పాల్గొన్నారు. కాగా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ద్వారా ప్రతిభా పురస్కారాన్ని పొందిన విద్యార్థిని నంచర్ల తనుశ్రీని, వారి తల్లిదండ్రులు నంచర్ల శివ నాగ ప్రసాద్, హేమారాణి దంపతులకు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ( తాతయ్య), మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవరావు, సహకార సంఘ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ, మండల విశ్వబ్రాహ్మణ సంఘ నేతలు,, తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం సిబ్బంది అభినందనలు తెలిపారు.

## డీఆర్వో సీసీ తూము వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** డీఆర్వో సీసీ తూము వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారిగా ప్రభుత్వంచే ప్రశంసాపత్రం పొందిన సందర్భంగా మిత్రబృందం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పార్కులో సన్మానం జరిగింది. చల్లపల్లి సిఐ కె.ఈశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని తూము వెంకటేశ్వరరావును సన్మానించారు. చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, విశ్రాంత ఈఓఆర్డీ దాసి సీతారామరాజు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కైతేపల్లి దాస్, నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, బుల్లా కిషోర్, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు, ఉప్పల సాంబశివరావు, మోర్ల శివ, అడపా గురవయ్య, జీవి.తాతారావు, పాలడుగు రత్నబాబు, బోలెం రామారావు, దిరిశం వెంకట్రావ్, బత్తుల ప్రసాద్, శీనమ్మ, ప్రెస్ పూర్ణ, మేరుగు రమేష్, చిర్ల కిషోర్, మాతంగి నరసింహారావు, శంకరరావు, చెక్ పోస్ట్ వెంకటేశ్వరరావు, చోడాబత్తిన ఆదినారాయణ, వాకర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడికి పోటెత్తిన భక్తులు



**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవి శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తులతో రద్దీ పెరిగింది. తెల్లవారుజాము నుంచి భక్తులు దేవస్థానానికి చేరుకుని శ్రీ స్వామివారికి నాగ పుట్టలో పాలు పోసి వారి మొక్కులను చెల్లించుకున్నారు. నాగవల్లి వృక్షానికి ముడుపులు కట్టి వారి మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ ఈవో భక్తులకు కావలసిన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు..

# ఆధ్యాత్మిక వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోండి



### ఆర్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. ఏసుబాబు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కుల మతాల ప్రస్తావన లేకుండా ఆధ్యాత్మిక వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని పామర్రు సిఐ కే ఏసుబాబు విజ్ఞప్తి చేశారు. ఆర్ పేట సర్కిల్ కార్యాలయంలో గణేష్ మండపాల నిర్వాహకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ కే. ఏసుబాబు మాట్లాడుతూ మండపాల నిర్వహ ణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, నియమనిబంధనలను వివరించారు. మండపాలు ఏర్పాటు చేసుకునేవారు. ముందుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, స్వంత స్థలాలలో విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు యజమాని అనుమతి తీసుకోవాలని తెలిపారు.మండపాలు, విగ్రహాలు ఎక్కడ ఏర్పాటు చేసినా ప్రజలకు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, డీజే ల ఏర్పాటుకు ఎటువంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. నిర్దిష్ట ప్రమాణాలతోనే మైకులు ఏర్పాటు చేసుకోవాలన్నారు.రాత్రి 8 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు జరపకూడదన్నారు. హుండీలు,విలువైన వస్తువులు ఉంచితే కమిటీ వారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. విద్యుత్ కనెక్షన్ కోసం ఆ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇసుక,మంచి నీళ్ల డ్రమ్ములు పందిరికి అందుబాటులో ఉంచాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డాన్సు లు జరపరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరి వద్ద నుంచైనా బలవంతంగా చందాలు వసూలు చేయకూడదన్నారు. బలవంతపు వసూళ్ళపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

నిమజ్జన సమయంలో మద్యం సేవించడం,శాంతిభద్రతలకు భంగం కలిగించకూడదని, నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఊరేగింపు తేదీలు, కార్యక్రమం వివరాలను ముందుగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.వాహన డ్రైవర్ల ఆధార్ కాపీలు, వివరాలు ఇవ్వాలన్నారు. మండపాల ఏర్పాటు వివరాలు, నిబంధనలను పాటిస్తామన్న నోటరీ పత్రం పోలీస్ స్టేషన్లో సమర్పించాలన్నారు. అలాగే నిమజ్జనం రోజున అల్లర్లు జరిగే అవకాశం ఉంటే ముందుగానే గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశాలలో ఎస్ఐలు పాల్గొన్నారు.

# సండేస్ ఆన్ సైకిల్‌ని ఘనంగా ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పోలీసులు,ప్రజలు వారి దినచర్యలో వ్యాయామం ఒక భాగంగా మార్చుకొని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఉత్తర్వుల మేరకు "ఫిట్ ఇండియా" లో భాగంగా, కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ బందరు డిఎస్పి సిహెచ్ రాజా పట్టణ ఇన్స్పెక్టర్లు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని సైక్లింగ్ చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రోత్సాహం కలిగించారు.ఈ సైక్లింగ్ కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి లక్ష్మీ టాకీస్ సెంటర్ మీదుగా, హౌసింగ్ బోర్డు కాలనీ, త్రీ పిల్లర్స్ సెంటర్, కోనేరు సెంటర్, రేవతి సెంటర్, బస్టాండ్ సెంటర్, లక్ష్మీ టాకీస్ సెంటర్ మీదుగా తిరిగి జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద ముగిసింది.ఈ సైక్లింగ్‌లో జిల్లా ఎస్పీ ఎంతో ఉత్సాహంగా పాల్గొని సిబ్బందితో కలిసి వేగంగా సైక్లింగ్ చేస్తూ వారిలో నూతన ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ఎప్పుడూ ప్రజల భద్రత కోసం కష్టపడుతూ 24 గంటలు విధుల్లో ఉంటారు.వారిలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం చాలా అవసరం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపునకు స్పందిస్తూ ఈ సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని ప్రారంభించాం.సైక్లింగ్ ద్వారా శరీరం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా,ఒత్తిడి తగ్గుతుంది. సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించగలరన్నారు. అలాగే ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు మాత్రమే కాకుండా,సాధారణ ప్రజల్లో కూడా ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందుతుందని, ప్రతి ఒక్కరూ వారానికి కనీసం ఒకరోజు అయినా సైక్లింగ్, వ్యాయామం, క్రమబద్ధమైన శారీరక శ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. సమాజానికి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంలో పోలీస్ సిబ్బంది కూడా ఒక భాగమని, అందుకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమని గుర్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

# ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న దేవరపల్లి విక్టర్ బాబుకి ఘన సన్మానం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆగష్టు 15వ తేది సందర్భంగా ఉత్తమ ఉద్యోగ అవార్డు మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా అందుకున్న జిల్లా ఉద్యోగ ఉపాధి శిక్షణా అధికారి దేవరపల్లి విక్టర్ బాబుని,కృష్ణా జిల్లా ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు మలకాపట్నం గుప్తా సెంటర్ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంనకు గంద్రపు శీనయ్య మాస్టర్ అధ్యక్షత వహించాగా పలువురు మాట్లాడారు. జిల్లా గ్రంధాలయ ఉద్యోగుల సహకార సంఘ అధ్యక్షులు బోకినేలా విజయ్ కుమార్ మాట్లాడుతూ విక్టర్ బాబుకి ఉద్యోగం పట్ల ఉన్న అంకిత భావం గొప్పది అని అదే అవార్డు రావటానికి కారణం అని తెలిపారు. విశ్రాంతి ఎంపీడీఓ పెనుమచ్చ మదు మాట్లాడుతూ కృత్తివెన్ను మండలం స్పెషల్ ఆఫీసర్ గా చేసినప్పుడు వారి ఉద్యోగ బాధ్యతలు చక్కగా నిర్వాహించినారు అని తెలిపినారు.ఈ కార్యక్రమంలో యం ఈ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జుజ్జవరపు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి బీడెల్లి మరియకుమార్,గుర్విందపల్లి విజయ్ బాబు,న్యాయవాది అద్దేపల్లి నిరంజన్ రావు, కొడమంచిలి చంద్రశేఖర్, కొడాలి అజయ్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు చిట్టూరి యువరాజు, బందారు వెంకటేశ్వరరావు (వెంకన్న ) కోలంటి ఏసుదాసు గంద్రపు జీవన్ కుమార్,కొల్లూరి లలిత రాజు, కొడాలి యోహాను, బందారు సోమేశ్వరరావు, మట్టా జయ ప్రకాష్, జూనపూడి గణేష్, బంద్రపల్లి బాబీ, మెడికల్ డిపార్ట్మెంట్ మట్టా ప్రవీణ్,తదితరులు పాల్గొని విక్టర్ బాబుని ఘనంగా సన్మానించారు.



# ఘనంగా సీతారామాంజనేయులు, వెంకట పిచ్చియ్య కాంశ్య విగ్రహాల ఆవిష్కరణ



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** పేదలకు విస్తృత సేవలు చేసి చిరస్మరణీయులైన సేవామూర్తులు మాలెంపాటి సీతారామాంజనేయులు, అత్తలూరి వెంకట పిచ్చియ్య ధన్యులు అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం ఘంటసాల మండలం గోగినేనిపాలెంలో మాజీ సీడీసీ చైర్మన్ దివంగత మాలెంపాటి సీతారామాంజనేయులు కాంస్య విగ్రహావిష్కరణ, యన్.జి.రంగా జిల్లా పరిషత్ హైస్కూల్ వ్యవస్థాపకులు దివంగత అత్తలూరి వెంకట పిచ్చియ్య విగ్రహావిష్కరణల మహోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి సీతారామాంజనేయులు, అత్తలూరి వెంకట పిచ్చియ్య విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామాంజనేయులు గోగినేనిపాలెం గ్రామ ప్రథమ సర్పంచుగా ఈ గ్రామ అభివృద్ధికి విస్తృత కృషి చేశారన్నారు. కృష్ణాజిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎనలేని సేవ చేశారన్నారు. చల్లపల్లి చెరకు అభివృద్ధి మండలి చైర్మనుగా కేసీపీ షుగర్స్ పరిధిలోని చెరకు రైతుల అభ్యున్నతి కోసం విశేష సేవలందించిన సీతారామాంజనేయులు చిరస్మణీయులు అన్నారు. అత్తలూరి వెంకట పిచ్చియ్య కృషితో ఈ గ్రామంలో ఏర్పడిన యన్.జి.రంగా జిల్లా పరిషత్ హైస్కూల్ వేలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో విద్యా వెలుగులు నింపుతోందన్నారు. విశిష్ట అతిథిగా ప్రవాస భారతీయులు, గొర్రెపాటి విద్యా ట్రస్ట్ చైర్మన్ గొర్రెపాటి రంగనాధబాబు విచ్చేసి సీతారామాంజనేయులు, అత్తలూరి వెంకట పిచ్చియ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలికల సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీపీ, లక్ష్మీపురం పీఏసీఎస్ చైర్మన్ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంకబాబు), బౌద్ధ భిక్షువు బంతేజీ, మాలెంపాటి సీతారామాంజనేయులు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నందిగామలో యూరియ కొరత లేదు

**తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్**



**నందిగామ, ఆగస్టు 24, మేజర్ న్యూస్:** వ్యాపారస్తులు తమ స్వలాభం కొరకు కుత్రిమ కొరత సృష్టించి రైతులను ఆందోళనకు గురి చేసి యూరియాను అధిక ధరలకు అమ్మి అధిక లాభాలు పొందాలని చూస్తున్నారు అని తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్ అన్నారు. ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ ఈవిషయాన్ని స్థానిక శాసన సభ్యురాలు ప్రియతమ నేత తంగిరాల సౌమ్య దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పదించి జిల్లా లోనే మొదటగా నందిగామ మార్కెట్ యార్డ్‌లో యూరియా, ఇతర ఎరువులు తక్కువ ధరలకు రైతులకు అందజేశారు.ఈ పాస్ మిషన్ లో వచ్చిన టెక్నీకల్ సమస్య మూలంగా రెండు రోజులు యూరియా ఇవ్వలేక పోయారు. ఈరోజు నుండి యూరియా, ఇతర ఎరువులు మార్కెట్ యార్డ్‌లో రైతులకు అందించటం జరుగుతుంది. యూరియా కొరత అనేది కేవలం కుత్రిమ కొరత మాత్రమే.రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు.ప్రతి రైతు కు అవసరమైన యూరియా ఇవ్వటం జరుగుతుందన్నారు.

## పంచాయతీ పార్కులో సీరియల్ షూటింగులు



**పెనుగంచిప్రోలు ఆగస్టు 24 మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి కృషితో పెనుగంచిప్రోలులో అత్యంత అహ్లాదకర వాతావరణంలో నిర్మించబడిన శ్రీ సామినేని ఉదయ భాను – విమల ఉద్యానవనం (పార్క్)లో ఆదివారం టీవీ సీరియల్ షూటింగులు ప్రారంభం కావడం అత్యంత సంతోషకరమైనటువంటి విషయం అనే గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి అన్నారు. పచ్చని పచ్చ గడ్డి పరుచుకున్న మైదానం లో ఒక పాటను చిత్రీకరిస్తూ డాన్సులు వేస్తున్న దృశ్యం గ్రామ ప్రజలకు సంతోషాన్ని కలిగించింది సర్పంచి కృషితో చెత్త రహిత గ్రామంగా అత్యంత సుందరంగా గ్రామం అంతా పచ్చని మొక్కలతో కళకళలాడుతుంది. పవిత్ర పుణ్యక్షేత్రమైన పెనుగంచిప్రోలు లో ఇలాంటి మరెన్నో షూటింగులు జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం ఈ పార్కు నిర్మాణానికి కృషి చేసిన సర్పంచ్ పద్మ కుమారి కి, మాజీ నెడ్ కాప్ కార్పొరేషన్ చైర్మన్, పెనుగంచిప్రోలు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవికుమార్ కి గ్రామస్తులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



## శ్రీ విజయ దుర్గ దేవి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు

గన్నవరం, ఆగస్టు 24, మేజర్ న్యూస్ : గన్నవరం మండలం బుద్దవరం గ్రామ పరిధిలోని రాజీవ్ నగర్‌లో గల శ్రీ విజయ దుర్గ దేవి (సంతాన లక్ష్మి) దేవాలయంలో 13వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో అమ్మవారి అభిషేకం, గణపతి పూజ, కలశ స్థాపన, అఖండ దీపారాధన, చండీ హోమం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలను పండితులు దిలీప్ కుమార్ ఆచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గణపతి పూజతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు మహా పూర్ణాహుతితో సంపూర్ణం గావించారు. అనంతరం భక్తులకు అమ్మవారి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దివ్య దర్శనం పొందారు.

## బాల్ బాడ్మింటన్ సంఘం కొత్త కార్యవర్గం ఏకగ్రీవం




**గన్నవరం, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా జిల్లా బాల్ బాడ్మింటన్ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డి. దుర్గాప్రసాద్ తెలిపారు. ఆదివారం విజయవాడలోని క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా గావి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా గాయం శివశంకర్, కోశాధికారిగా బి. రమేష్ ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యకులు గా బి వి. నరసింహ, వై. రమేష్ కుమార్ పి. గోపాలరావు, పి. యస్. ప్రకాష రావు, డి. శర్వాణి సంయుక్త కార్యదర్శులు గాయస్. మోహన్ రావు,పి. శ్రీనివాసరావు, జి వి. సుబ్బారావు, కే. శ్రీనివాసరావు, కే టి. సీతారాంలు ఎన్నికైనారు. ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు సహా ఇతర సభ్యులను కూడా ఎన్నుకోగా, చైర్మన్‌గా డి. శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా మురళీకృష్ణను నామినేట్ చేశారు.

# మట్టి విగ్రహాల తయారీలో వీరవల్లి శాలివాహనుల కృషి

**గన్నవరం, (బాపులపాడు), ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాలు రాష్ట్రంలో పల్లె నుంచి పట్నం వరకు ఘనంగా జరగడానికి సిద్ధమవుతున్నాయి. ఈ వేడుకల్లో పర్యావరణ హిత వినాయక విగ్రహాలకే ప్రజల ఆదరణ విపరీతంగా పెరుగుతోంది. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి శాలివాహన కాలనీవాసులు ప్రతిరోజూ వందలాది మట్టి విగ్రహాలను తయారు చేస్తూ బిజీగా గడుపుతున్నారు. వీరు తయారు చేసిన ప్రతిమలు హైదరాబాద్, పుణే, రాజమండ్రి, విశాఖపట్నం, ఒడిశా వంటి ప్రాంతాలకు పంపబడుతున్నాయి. స్థానిక చెరువుల మట్టితో చిన్న నుండి పెద్ద వరకు అన్ని సైజుల్లో ప్రతిమలు రూపొందిస్తున్నారు. మట్టి వినాయక విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోవడం తో కాలుష్యం ఉండదు. అయితే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన పదార్థాలతో చేసిన రంగురంగుల విగ్రహాలు నెలల తరబడి కరగకపోవడంతోపాటు లెడ్, క్రోమియం, ఆర్సెనిక్ వంటి విష రసాయనాలు నీటిని కలుషితం చేస్తాయని, మానవ ఆరోగ్యానికి హానికరమని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. వీరవల్లి శాలివాహన సంఘం యువతీయువకులు స్వయంగా భారీ మట్టి వినాయకుడి విగ్రహాన్ని తయారు చేసి గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.



## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 25వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక– మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు.అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు.కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పేర్ని కృష్ణమూర్తి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పెదపట్నం గ్రామ పంచాయతీలో ఇటీవల చనిపోయిన గడ్డం సుబ్బయ్య సంస్కరణ సభలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన పేర్ని కృష్ణ మూర్తి,ఈ కార్యక్రమంలో నార్త్ మండల వైఎస్ఆర్ పార్టీ రైతు అధ్యక్షులు గడిదేశి రాజు, నార్త్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గడివేసి బాల యేసు, కార్పొరేటర్ గాజుల భగవాన్ వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## కేఎంఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**నందిగామ, ఆగస్టు 24, మేజర్ న్యూస్:** మండలం లోని పెద్దవరం గ్రామ సచివాలయంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మాలెంపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో కేయం ఆర్ హాస్పటల్, మణిపాల్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 200 మంది రోగులను వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహీంద్రా, లైన్స్ క్లబ్ సెక్రటరీ చెరుకుమల్లి శ్రీనివాసరావు, ప్రతినిధులు మందరపు సీతారామయ్య, చల్ల గాంధీ, రాయల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు..

## నేడు పాత రేపూడిలో ఎమ్మెల్యే కొలికపూడి చేతుల మీదగా

# నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**ఎ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలం పాత రేపూడి గ్రామంలో సోమవారం ఉదయం 9గంటలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని మండల తహసీల్దార్ కె.లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొని నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సచివాలయాల ద్వారా, సచివాలయాల సిబ్బంది, వీఆర్వోలు నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రేషన్ కార్డుల వినియోగదారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రౌడీషీటర్‌లకు, సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబ ఆదేశాల మేరకు పోలీసు కమిషనరేట్ పరిదిలోని అన్నీ పోలీసు స్టేషన్ల, టాస్క్ ఫోర్స్ కార్యాలయం లలో అయా పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిదిలోని రౌడీషీటర్ లకు, లా & ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్ లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు వివిధ సమయాలలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ........ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా గంజాయి, ఇతర మత్తు పదార్ధాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.









## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి అన్నదానానికి భారీ విరాళాలు

**పెనుగంచిప్రోలు, ఆగస్టు 24,మేజర్ న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగు నిత్యన్న దాన పథకంనకు భక్తులు విశేషంగా విరాళాలు అందజేస్తున్నారు. అందులో భాగంగా పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల మండలం, వాస్తవ్యులు పోట్లపల్లి నాగిరెడ్డి, మల్లీశ్వరి దంపతులు, వారి కుమారులు గోపి రెడ్డి, వేణుగోపాల్ రెడ్డిలతో కలిసి శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 22,500 రూపాయలు, వజ్రకిరీటము తయారుచేయుపథకమునకు22,500 రూపాయలు విరాళంగా అకౌంట్ పే ద్వారా చెల్లించినారు. గుంటూరు పట్టణం కొత్తపేట వాస్తవ్యులు చిరుమామిళ్ల రవికుమార్, శ్రీ లక్ష్మీ దంపతులు శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 10,116 రూపాయలు విరాళంగా సమర్పించినారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బెజవాడ శ్రీనివాసరావు, పాలది వెంకటరమణ ఆలయ ఇన్స్పెక్టర్ తుంగ.శశికపూర్ పాల్గొన్నారు. వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్ధుల కృష్ణమోహన్ ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు.

## డీఎస్సీ లో 8వ ర్యాంకు సాధించిన వాగ్దేవి కళాశాల విద్యార్థి సాహితి



**జగ్గయ్యపేట:ఆగస్టు 24 మేజర్ న్యూస్ :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో వాగ్దేవి కళాశాలలో ఇంటర్ డిగ్రీ చదువుకొని బిఈడి తర్వాత ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి డీఎస్సీ పరీక్షా ఫలితాల్లో 8వ ర్యాంకును సాధించి జగ్గయ్యపేట పట్టణానికి గర్వకారణంగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ బి సురేష్ కరస్పాండెంట్ బి సరిత ఈ సందర్భంగా సాహితిని అభినందించారు. సాహితి తండ్రి వి శ్రీనివాసరావు చిల్లకల్లు హైస్కూల్లో సోషల్ స్టడీ టీచర్ గా పని చేస్తున్నారు తన తండ్రిలాగా టీచర్ కావాలని కృత నిచ్చయం తో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన టీచర్ రిక్రూట్మెంట్ టెస్టులో 8వ ర్యాంకు సాధించి ఉన్న 15 పోస్టుల్లో ఒక పోస్టును సాహితి కైవసం చేసుకొంది. గతంలో కూడా వాగ్దేవి జూనియర్ కళాశాల నుండి ఇంటర్ ఎంపీసీ లో స్టేట్ ఫోర్త్ ర్యాంకు డిగ్రీలో యూనివర్సిటీ టాపర్ గా నిలిచినది అని కళాశాల యాజమాన్యం ఈ సందర్భంగా ఆమె ను అభినందించడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ నేత మాలెంపాటి సీతారామాంజనేయులు విగ్రహానికి నివాళులు అర్పించిన వైఎస్సార్ సీపీ నేతలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** గోగినేనిపాలెం గ్రామ ప్రథమ సర్పంచుగా గ్రామ అభివృద్ధికి విస్తృత కృషి కీ.శే. మాలెంపాటి సీతారామాంజనేయులు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని జడ్పీటీసీ తుమ్మల మురళీ కృష్ణ, వైఎస్సార్ సీపీ నేతలు మండల అధ్యక్షులు వేమూరి వెంకట్రావు అన్నారు. ఘంటసాల మండలం గోగినేనిపాలెం గ్రామం మాజీ సర్పంచ్, సీడీసీ చైర్మన్, కృష్ణాజిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దివంగత మాలెంపాటి సీతారామాంజనేయులు కాంస్య విగ్రహావిష్కరణ ఆదివారం నిర్వహించగా అయన విగ్రహానికి ఘంటసాల మండలం వైఎస్సార్ సీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కృష్ణాజిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పార్టీ బలోపేతనికి, చెరకు అభివృద్ధి మండలి చైర్మనుగా కేసీపీ షుగర్స్ పరిధిలోని చెరకు రైతుల అభ్యున్నతి కోసం, గ్రామ సర్పంచ్ గా గ్రామాభివృద్ధికి సీతారామాంజనేయులు చేసిన సేవలను కొనియాడారు.అనంతరం సీతారామాంజనేయులు కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు.





## శ్రీకొండలమ్మ ను దర్శించుకున్న భక్తులు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈరోజు ఆదివారము అగుట వలన భక్తులు అత్యధిక సంఖ్యలో శ్రీ అమ్మవారిని దర్శించుకొని శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, మ్రొక్కుబడులు సమర్పించుకొనినారు. ఈరోజు భక్తుల రద్దీ దృష్ట్యా త్రాగు నీరు ఉచిత ప్రసాదము వగైరా సదుపాయములు ఏర్పాటుచేయటం జరిగినది., దేవస్థానము ప్రాంగణములో శానిటేషన్ ఏర్పాట్లు చేయటమైనదని, శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారు. ఈరోజు షుమారు 20,000 మంది భక్తులు శ్రీ కొండలమ్మ అమ్మవారిని ధర్శించుకొనినట్లుగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# నేడు విజయవాడలో గాంధీ బునకర్ మేళా 2025 ప్రారంభం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** నేటి నుండి అనగా ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 7 వరకు విజయవాడలో గాంధీ బునకర్ మేళా ను శ్రీ శేష సాయి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని చేనేత మరియు జౌళీ శాఖ కమిషనర్ జి. రేఖారాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన-2025 ఈ నెల 25 అనగా సోమవారం నుండి సెప్టెంబర్ 7వ తారీఖు వరకు ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ వస్త్ర ప్రదర్శనలో ఏపీ, తెలంగాణా, ఉత్తర ప్రదేశ్, బెంగాల్, మధ్యప్రదేశ్, హర్యాణా, ఝూర్ఖండ్, జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్, ఛతీస్ గడ్, బీహార్ తదితర 14 రాష్ట్రాలకు చెందిన చేనేత వస్త్రాలతో పాటు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ధర్మవరం, మదనపల్లి, వెంకటగిరి, మంగళగిరి, బందరు పేటు, అంగర, పులగుర్త, మాధవరం, కాటన్ చీరలు, సీకో టస్సరు సిల్క్ చీరలు, పట్టు చీరలు, ధోవతులు, లుంగీలు, మంగళగిరి-చీరాల డ్రస్ మెటీరియల్స్, పెద్దాపురం శిల్క్ పొందూరు కాటన్ షర్టింగ్, గద్వాల్, పోచంపల్లి చీరలు, డిజైన్ బెడ్ షీట్స్, వరంగల్ దర్రీలు అండ్ డోర్ మేట్స్, కలంకారీ మరియు ఇతర అనేక రకములైన చేనేత వస్త్రములు 104 స్టాల్స్ లో అందుబాటు ధరలలో లభిస్తాయని వివరించారు. ఈ వస్త్ర ప్రదర్శనకు ప్రవేశం ఉచితమని తెలిపారు. అలాగే వస్త్ర ప్రదర్శన ప్రాంగణంలో ఫుడ్ కోర్టు కూడా




ఉంటుందన్నారు. వంద శాతం నాణ్యమైన చేనేత వస్త్రాలు లభిస్తాయని తెలిపారు.

# ఎరువుల లభ్యతలో... సరఫరాలో తేడా రాకూడదు

**ఎరువులు బ్లాక్ మార్కెట్టుకు తరలిపోకుండా విజిలెన్స్ నిఘా పెట్టాలి**


**ఆకస్మిక తనిఖీలు చేపట్టి నిల్వలు చెక్ చేయండి**

**ఎరువులు పక్కదారి పట్టిస్తే లైసెన్సులు రద్దు చేయండి**

**దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టే బాధ్యత వ్యవసాయ శాఖదే**

**జిల్లాల వారీగా ఎరువులు, యూరియా లభ్యతపై సీఎం ఆరా**

**సీఎస్, డీజీపీ, విజిలెన్స్, వ్యవసాయ అధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్స్**



**అమరావతి, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** ఎరువుల సరఫరా విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఎరువుల లభ్యత, సరఫరాపై సీఎం చంద్రబాబు ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎస్, డీజీపీ, ఇంటెలిజెన్స్, వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులతో సీఎం సమీక్షించారు. జిల్లాల వారీగా ఎరువుల లభ్యత ఏ విధంగా ఉంది, సరఫరా ఎలా జరుగుతోందనే అంశంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లాల్లో ఉన్న పరిస్థితిని అధికారులు వివరించారు. అవసరానికి తగ్గట్టుగానే ఎరువులు, యూరియాను అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మార్క్ ఫెడ్ ద్వారా ఎంతమేర ఎరువులను సరఫరా చేస్తున్నారని చంద్రబాబు అడిగారు. ప్రైవేట్ డీలర్లకు ఎరువుల కేటాయింపు తగ్గించి మార్క్ ఫెడ్ ద్వారానే ఎక్కువగా సరఫరా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్క్ ఫెడ్ ద్వారా దాదాపు 70 శాతం మేర ఎరువులు రైతులకు సరఫరా అయ్యేలా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని ఆదేశించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు. భారీ స్థాయిలో విజిలెన్స్ తనిఖీలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో పాటు యూరియా, ఎరువుల స్టాక్ కూడా చెక్ చేయాలని విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు. అలాగే వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా కట్టడి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఎరువుల సక్రమ వినియోగంపై రైతుల్లో అవగాహన పెంచాలని సీఎం సూచించారు. ఇదే సందర్భంలో ఎరువులు, యూరియా సరఫరా విషయంలో జరిగే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీఎం సూచించారు. పొరపాట్లు ఉంటే సరి చేసుకోవాలని... అదే సమయంలో ఎవరైనా ఫేక్ ప్రచారాలు చేస్తుంటే.. అలాంటి వారిని పసిగట్టి... తగు రీతిన సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎరువులు, యూరియా లభ్యత విషయంలో రైతులకు పూర్తి స్థాయి సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి చెప్పారు.

**సమన్వయం చేసుకోవాలి...**

స్థానిక అధికారులతో... జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు నిత్యం సమన్వయం చేసుకుంటూ పని చేయాలని చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. పరిశ్రమలు, రవాణా, విజిలెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లు సమన్వయంతో రోజువారీ పరిశీలన బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎక్కడైనా సమస్య వస్తే స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఎరువులు బ్లాక్ మార్కెట్టుకు తరలిస్తే కేసులు నమోదు చేయడానికి ఎక్కడా వెనుకాడొద్దని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ధరలు పెంచి ఎరువులు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎరువులను పక్కదారి పట్టించారని నిర్ధారణైతే... సదరు డీలర్ల లైసెన్సులు కూడా రద్దు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఐఎంఎఫ్ఎస్ పోర్టల్లో సమాచారం అప్డేట్ ఏ మేరకు అవుతుందని ఆరా తీసిన సీఎం...ఐఎంఎఫ్ఎస్ పోర్టల్ లో రియల్ టైమ్ ప్రాతిపదికన సమాచారం అప్డేట్ కావడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. సాకులు చెప్పకుండా.. పోర్టల్లో సమాచారం నిరంతరం అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అత్యధికంగా ఎరువులు అమ్ముతున్న రిటైలర్లు... తరచుగా కొనుగోలు చేస్తున్న వారు ఎవరైనా ఉన్నట్టు గుర్తిస్తే... అలాంటి వారి విషయంలో వెంటనే దర్యాప్తు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల వద్ద సరిపడా నిల్వలు ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. బయట ప్రైవేట్ డీలర్ల కంటే.. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఎరువుల సరఫరా ఎక్కువగా జరిగేలా చూడాలన్నారు. రిటైల్ కేంద్రాల వద్ద కానీ.. పీఏసీఎస్ ల వద్ద కానీ యూరియా, ఎరువుల కోసం రైతులు పడిగాపులు పడే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చెప్పారు.

# పోలవరం ముంచింది జగన్.. పూర్తి చేస్తుంది చంద్రబాబు

**రెవెన్యూ, స్టాంపులు & రిజిస్ట్రేషన్ శాఖ**

**మంత్రి అనగాని సత్యప్రసాద్**



**విజయవాడ, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్ట్ పై సీఎం చంద్రబాబు చర్చకు వస్తారా అంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు సవాల్ విసరడం చూస్తే నవ్వొస్తుంది. అసలు ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్ట్ కు సంబంధించి ఏ పని చేయకుండా వైసీపీ నేతలు సవాళ్లు విసరడం చూసి జనాలు నవ్వుకుంటున్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్ట్ ను వరదల్లో ముంచేశారు. రివర్స్ టెండరింగ్ అంటూ దయాఫ్రంవాల్ ను విధ్వంసం చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను దుర్వినియోగం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రూపాయి కూడా పోలవరం నిర్వాసితులకైనా, పునరావాసానికైనా ఖర్చు చేశారా? ఐదేళ్ల పాలనలో 3.40 శాతం పనులు కూడా చేయలేదు. బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. అసలు పోలవరం ప్రాజెక్ట్ నాకు అర్థం కావడం లేదు, ఎప్పుడు పూర్తవుతుందో కూడా చెప్పలేను అంటూ అంబటి చెప్పిన మాటలు మరిచిపోయినట్టు ఉన్నారు. జగన్ హయాంలో 26 నెలలపాటు జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబు రాష్ట్రంలో ఒక్క సాగునీటి ప్రాజెక్ట్నైనా సందర్శించి వేగంగా నిర్మించేందుకు చర్యలు తీసుకోలేదు. తన రాజకీయ జీవితంలో ఏదోఒకసారి మంత్రి పదవి అనుభవించి అపరజ్ఞానిలా అంబటి ఫీలవుతున్నారు. అసలు రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ ను మీరు నిర్మించారో చర్చకు సిద్ధమా? అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 33 మంది చనిపోయారు, గుండ్లకమ్మ, పులిచింతల, ఎర్రకాలువ ఇలా అనేక ప్రాజెక్టుల గేట్లు జగన్ రెడ్డి అసమర్ధ పాలనలో కొట్టుకుపోయాయి. దమ్ముంటే వీటిపై చర్చకు వస్తారా? రాష్ట్రంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను ఐదేళ్లు గాలికొదిలేసి దోపిడీలు, కుంభకోణాలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలవరం పనులపై సీఎం చంద్రబాబు గారు సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు ముడుసార్లు పోలవరం ప్రాజెక్ట్ ను సందర్శించి నిర్వాసితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కేంద్రం నుండి రూ.12,157 కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయం సాధించాం. రూ.990 కోట్లతో చేపట్టిన నూతన దయాఫ్రం వాల్ నిర్మాణం 500 మీటర్లు పూర్తయింది. ఎడమ కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయి. నిర్వాసితులకు ఆరేళ్ల తర్వాత పరిహారం సొమ్ము రూ.1000 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశాం. ఆరు ప్యాకేజీల కింద రూ.450 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టాం. రాష్ట్ర బడ్జెట్ లో పోలవరం ప్రాజెక్ట్ రూ.6,705 కోట్లు కేటాయించాం. ఇప్పటివరకు పోలవరం పనులు 80 శాతం పూర్తయ్యాయి. ఈ 14 నెలల్లోనే 6 శాతం పనులు విజయవంతంగా పూర్తి చేశాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. మీలా పోలవరంపై ఐదు సార్లు అప్పుడు పూర్తవుతుంది, ఇప్పుడు పూర్తిచేస్తామని అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం లేదు. చెప్పిన టైం ప్రకారం ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగు నీరు అందిస్తాం. అది మా నాయకుడి విజన్. నిజంగా దమ్ముంటే అంబటి రాంబాబు పోలవరంపై చర్చకు రావాలి. మేము చర్చకు సిద్ధంగానే ఉన్నాం. అసలు పోలవరం ప్రాజెక్ట్ గురించి మాట్లాడే అర్హత, నైతికత వైసీపీ నాయకులకు లేదు..

# కంగ్రాట్స్ బాలయ్య

**వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ కు అరుదైన గౌరవం దక్కడంపై మంత్రి కందల దుర్గేష్ హర్షం**






**విజయవాడ, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ కు అరుదైన గౌరవం దక్కడంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవలే హీరోగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బ్రిటన్ కు చెందిన ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' ఆయనకు 'గోల్డ్ ఎడిషన్ రికగ్నిషన్' ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ఈ అవార్డుకి ఎంపికైన తొలి నటులు బాలకృష్ణ కావడం యావత్ తెలుగు జాతికి గర్వకారణం అన్నారు. నందమూరి బాలకృష్ణ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో కథానాయకుడిగా చేసిన వైవిధ్యమైన పాత్రలు అమోఘం అన్నారు. ఇప్పటికే 2025 జనవరిలో ఆయనకు భారతదేశంలో అత్యున్నతమైన పద్మ భూషణ్ అవార్డు లభించిందని, ఇప్పుడు ఏకంగా అంతర్జాతీయ అవార్డు వరించడం ఆయన అంకిత భావానికి నిదర్శనం అన్నారు. అదేవిధంగా ఇటీవల 71 వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో భాగంగా బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి చిత్రం ఎంపిక అయిందని, ఈ 2025 ఇయర్ లో బాలయ్యదే హవా అన్నారు. ఈ సందర్భంగా బాలయ్య బాబుకు మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.



**ప్రజాస్వామ్య పరిరక్షణకు సురవరం పోరాడారు :**

**విజయవాడ, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య పరిరక్షణకోసం సీపీఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి పోరాడారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం, దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. హిమాయత్ నగర్‌లోని సీపీఐ ప్రధాన కార్యాలయం మఖ్దూం భవన్‌లో సుధాకర్ రెడ్డి భౌతిక ఖాయానికి చంద్రబాబు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డితో ఉన్న రాజకీయ సంబంధాలను గురించి నేతలతో పంచుకున్నారు. అనంతరం మాట్లాడుతూ 'సురవరంతో నాకు సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉంది. సుధాకర్ రెడ్డి, నేను కలిసి ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాం. నిత్యం ప్రజాహితం కోసం ఆయన తో కలిసి పోరాడాము. ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజలకు సేవలందించారు. సుధాకర్ రెడ్డి నేన్ను ప్రత్యేకంగా అభిమానించేవారు. నేను చేసే పనుల్ని, కార్యక్రమాల్ని అభినందించి ప్రోత్సహించేవారు. ఆయన సేవల్నీ, పోరాటాలను నా జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. సుధాకర్ రెడ్డి చనిపోయినా పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చిపోయారు. సుధాకర్ రెడ్డి మరణం సీపీఐతో పాటు, తెలుగు వారికి తీరని లోటు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# స్త్రీ శక్తి పథకం మహిళలకు ఒక వరం

## టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఫైజాన్



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** స్త్రీ శక్తి పథకం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఫైజాన్ పేర్కొన్నారు. మండలంలోని చీమలపాడు గ్రామంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తూ వాటిలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారన్నారు. తప్పుడు ఆరోపణలతో స్త్రీ శక్తి పథకంపై వైఎస్ఆర్సిపినాయకులు ఈరోజు మళ్లీ ఫేక్ ప్రచారం చేస్తూ తప్పులు వెతకడం మొదలు పెట్టారన్నారు. ఎంతో బాధ్యతతో సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఎక్కడి నుంచి ఎక్కడికైనా రాష్ట్రంలో ప్రయాణించే విధంగా ఏర్పాటు చేసినటువంటి వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆరోజు మేనిఫెస్టోలో భాగంగా ఒక జిల్లా నుండి మరో జిల్లా బోర్డర్ వరకు మాత్రమే అని మేనిఫెస్టోలో చెప్పిన మన ఆడబిడ్డలు ఇబ్బంది పడకూడదు అని రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చు అని ఈ పథకం ప్రవేశపెట్టారన్నారు. ఇదంతా 2. కోట్ల 64 లక్షల మంది మహిళలకు ఉపయోగపడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ పవన్ కళ్యాణ్ కలిసి స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించారన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని మహిళలు అంటున్న చూసి ఓర్వలేక ఈ వైయస్సార్ సిపి నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. లేనిపోని ఫేక్ వీడియోలు ఇతర రాష్ట్రంలో జరిగినటువంటి ఆర్టీసీ బస్సు ఘర్షణల్ని వీడియోల్ని పెట్టి ఫేక్ గా ప్రచారం చేస్తూ రాష్ట్ర లో స్త్రీశక్తి పథకం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని మహిళలు ఇబ్బంది పడుతున్నారని గొడవ సృష్టించడం కోసం చేస్తున్న పనులు ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలికారు. మీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ పార్టీ ప్రతిదీ ఫేక్ న్యూస్ లు పెట్టి ప్రజల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోవటానికి ఈరోజు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గాని నాయకులు ఎవరు కూడా సిద్ధంగా లేరన్నారు. ఇలాంటి తప్పుడు వీడియోలు సృష్టిస్తూ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేసే వారిపై తగు చర్యలు తీసుకోవడానికి అయినా ప్రభుత్వం వెనకాడదన్నారు.

# నగరంలో త్రిబాణదారి బార్బరిక్ చిత్ర యూనిట్ సందడి




**విజయవాడ మేజర్ న్యూస్ :** నగరంలో త్రిబాణదారి బార్బరిక్ చిత్ర యూనిట్ సందడి చేసింది. చిత్రం ప్రమోషన్ లో భాగంగా ఆదివారం గాంధీనగర్ లోని రాజు యువరాజు థియేటర్లో ప్రీమియర్ షో ఏర్పాటు చేశారు. ప్రీమియర్ షోకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రముఖ యాంకర్ నటి ఉదయభాను మాట్లాడుతూ త్రిబాణధారి బార్బరిక్ చిత్రం ప్రేక్షకుల్లో బజ్ క్రియేట్ చేస్తోందని తెలిపారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 29వ తేదీన ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుందని అయితే ముందుగానే చిత్రానికి సంబంధించిన ప్రీమియర్ షోలు ఏర్పాటు చేసి ప్రేక్షకుల నుంచి స్పందన తెలుసుకుంటున్నామన్నారు. చూసిన ప్రతి ఒక్కరూ ఈ చిత్రం బాగుందని ప్రశంసలు ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సినిమాలో సత్యరాజ్ నటన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ప్రతి సన్నివేశం ఉత్కంఠ భరితంగా ఉంటుందని కుటుంబ సమేతంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించవచ్చని ఆమె తెలియజేశారు. అనంతరం నటుడు సత్యం రాజేష్ మాట్లాడుతూ త్రిబాణదారి బార్బరిక్ చిత్రం ప్రమోషన్స్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. చిత్రానికి సంబంధించి ప్రీమియర్ షోలకు కూడా ప్రేక్షకులు తరలివచ్చి వీక్షించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఓ క్రైమ్ కిల్లర్ కథకు మైథాలజీ టచ్ యాడ్ చేస్తూ మోహన్ శ్రీవత్స అద్భుతంగా తీశారని ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక మధురానుభూతిని కలిగిస్తుందని చెప్పారు. దర్శకుడు మోహన్ శ్రీవత్స మాట్లాడుతూ త్రిబాణదారి బార్బరిక్ చిత్రానికి సంబంధించి ఇప్పటికే విడుదలైన ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈ చిత్రం ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుందని ఆయన తెలియజేశారు. ప్రీమియర్ షో ని చూసిన ప్రేక్షకులు తమని అభినందించటం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో నిర్మాత విజయపాల్ రెడ్డి, నటులు మేఘన, క్రాంతి కిరణ్ పాల్గొన్నారు.



## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 25 వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్లో నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

# విశ్వభారతి డిగ్రీ కళాశాల గ్రామీణ ప్రతిభకు మార్గదర్శి

**జగ్గయ్యపేట: ఆగస్టు 24 మేజర్ న్యూస్ :** విద్య అనేది వ్యక్తిగత విజయానికి మాత్రమే కాదు, సమాజం మొత్తం అభివృద్ధికి కూడా మూలస్తంభం అని మరోసారి రుజువైంది. జగ్గయ్యపేట విశ్వభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి, తల్లిదండ్రులకే కాకుండా ఈ ప్రాంతానికే ఆదర్శంగా నిలిచారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన టీచర్, పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో, గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన విద్యార్థులు అద్భుతమైన విజయాలను సాధించారు. జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామానికి చెందిన ఆవుల సంధ్య 7వ ర్యాంక్ సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం మన ప్రాంతానికే గర్వకారణం. అదే విధంగా, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను కూడా జె ఆర్ సి-విశ్వభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు సాధించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. వారిలో: పెనుగంచిప్రోలు కి చెందిన సూర్య రాజు కుతాటి. నాని వత్సవాయి మండలం, చిట్టేల గ్రామానికి చెందిన కొడమల. రవితేజ కానిస్టేబుల్ ఉద్యోగాలలో విజయకేతనం ఎగురవేశారు. ఈ విజయాలు కేవలం వ్యక్తిగత గర్వకారణాలు మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంతాల యువతకు మార్గదర్శకాలు పట్టుదల, క్రమశిక్షణ,, సరైన మార్గనిర్దేశకత్వం ఉంటే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సాధ్యమేనని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి. జె ఆర్ సి విద్యాసంస్థలు –విశ్వభారతి డిగ్రీ కళాశాల – విద్యార్థుల కలలను నిజం చేసే వేదికగా, నేటి యువతకు దారిదీపంగా నిలుస్తోంది.ఇంతటి అద్భుతమైన విజయాలను సాధించిన కళాశాల విద్యార్థులను జె ఆర్ సి విశ్వభారతి కళాశాల యాజమాన్య ప్రతినిధులు, ప్రిన్సిపాల్స్, రంగాపురం. నరసింహారా వు, పెనుగొండ. వెంకట రాజీవ్ జూటూరి. వెంకటేశ్వర్లు (అబ్బులు ) కొల్లా. నాగ రమేష్ జల్లా. తిరుపతి రావు వంగర. వెంకటలక్ష్మి నారాయణ అభినందించారు. అంతేకాకుండా కళాశాల అధ్యాపకులు, ప్రముఖులు, విద్యార్థులు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఏపి స్టేట్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఏపి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్, ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ టేబుల్ టెన్నిస్ సంయుక్తంగా అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ 11,13,15 సంవత్సరాల లోపు విద్యార్థులకు10వ డివిజన్ లోని ఫన్ టైమ్స్ (ఆర్టీసీ కాలనీ మున్సిపల్ ఇండోర్ స్టేడియం)లో ఆదివారం ప్రారంభమైనవి. ఈ కార్యక్రమానికి తూర్పు నియోజ కవర్గ శాసనసభ్యులు గద్దె రామ మోహన్ ముఖ్యఅతిథి గా పాల్గొని టేబుల్ టెన్నిస్ టోర్నమెంటను ప్రారంభించారు.సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటుమానసిక ఉల్లాసం, మానసిక స్థితి గతి మారుతుందనీ పిల్లలకు తల్లిదండ్రులు చిన్నతనం నుండే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించే విధంగా వుండాలని అన్నారు.స్థానిక కార్పొరేటర్ దేవినేని అపర్ణ మాట్లాడుతూవిజయం సాధించాలంటే కృషి,పట్టుదల ఎంతో అవస రమని తల్లిదండ్రులు బాధ్యతతోనేపిల్లలకు బంగారు భవిష్యత్తు అందించగలుగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫన్ టైమ్స్ సెక్రటరీ కె.శివాజీ, వైస్ ప్రెసిడెంట్ బొర్రా గాంధీ,ఆర్గనైజింగ్ సెక్రటరీ కొసరాజు విజయబాబు, ఇతర ఫన్ టైమ్స్ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులుతదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలో నగరంలోని వివిధ పాఠశాలల నుండి పాల్గొన్నారు. విజేతలైన క్రీడాకారులకు నిర్వాహకులు బహుమతులను అందించారు.

## రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయండి



**పెదపారుపూడి ఆగస్టు 24 మేజర్ న్యూస్ :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు అత్యవసరమైన యూరియా ఎక్కడా నిలువలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పెదపారుపూడి మండలం మోపర్రు నీటి వినియోగదారుల సంఘం మాజీ అధ్యక్షుడు బోయిన సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలో ఐదు సహకార సంఘాలు ఉండగా వాటిలో ఒక్క దానిలో కూడా ఎక్కడా యూరియా నిల్వలు లేవని దీంతో రైతులు పొలాలకు యూరియా వేయాలంటే ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పొలాలకు సకాలంలోఎరువులు వాడటం ద్వారానే దిగుబడులు సాధించుకునే అవకాశం ఉంటుందని, కానీ యూరియా కొరత కారణంగా వరి పైర్లకు సకాలంలో వేయలేకపోవడం వల్ల దిగుబడి నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ఒకవైపు ప్రభుత్వం రైతులకు పూర్తిగా అందుబాటులో యూరియా ఉంచామని ప్రకటనలు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. యూరియా కోసం రైతులు పడిగాపులు పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. వ్యవసాయ అధికారులు స్పందించి వెంటనే యూరియా అందేలా చూడాలని ఆయన కోరారు. అలాగే ప్రజాప్రతినిధులు కూడా ఈ విషయంపై దృష్టి సారించి యూరియా సరఫరా జరిగేలా అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సకాలంలో యూరియా అందించడం ద్వారా ద్వారా రైతులను ఆదుకోవాలని సాంబశివరావు కోరారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



**నందిగామ, ఆగస్టు 24, మేజర్ న్యూస్ :** పట్టణం లోని సీఎస్ఐ చర్చి ఆవరణలో ఆదివారం సమత క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబి రాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కూటమినేతలతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నందిగామ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు, సిఎస్ఐ సంఘ పెద్దలు, ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999